

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 03 డిసెంబర్ 2025 పేజీలు 8




## లేఅవుట్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**

లేఅవుట్ ప్రక్రియ పనులను నియమ నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు . మంగళవారం ఆమె తన చాంబర్ లో ఇరిగేషన్ , మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులు తహసిల్దార్లతో లేఔట్లపై సమావేశం నిర్వహించారు.లేఔట్లకు సంబంధించిన భూసేకరణ అనుమతులను జాగ్రత్తగా పరిశీలించాలని , అనధికార లేఅవు ట్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడ దన్నారు. భూ రికార్డులు, డ్రైనేజీ, రోడ్డు వెల్పులు, నీటిపారుదల మార్గాలన్ని శాస్త్రీయ పద్ధతిలో ఉండాలని చెప్పారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకొని అత్యవసర కాలువలు, ఫుల్ ట్యాంక్ లెవెల్ ( ఎఫ్ టి ఎల్). పరిరక్షణపై రాజీపడకుండా, నీటి ముంపు ప్రమాదం లేకుండా మంజూరు చేయాలని, ముందు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. తాహసిల్దార్, మున్సిపల్ కమిషనర్లు అనుమతుల జారీ ప్రక్రియ వేగవంతం చేయడమే కాకుండా ఎవరైనా నియమాలను ఉల్లంగించి ఉంటే అలాంటి వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారుజిల్లా ఇరిగేషన్ అధికారి నాగార్జున, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, చిట్యాల మున్సిపల్ కమిషనర్, డిటిసిపిఓ కృష్ణవేణి తదితరులు హాజరయ్యారు.

## జిల్లా కేంద్ర ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రసూతి వార్డులో పురుషులు ఉండడంపై ఆగ్రహం**

**ఆస్పత్రిలో ఉన్న సీసీ కెమెరాలన్నీ పనిచేయాలని సూపరిండెంట్‌కు ఆదేశం**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం ఏంటని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిం డెంట్ ను ప్రశ్నించారు. అలాగే వార్డులో ఉన్న వారందరినీ వెంటనే బయటికి పంపాలని చెప్పారు.మంగళవారం ఆమె నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు ,చిన్నపిల్లల వార్డు, ఐసీయూ తదితర వార్డులలో తనిఖీలు నిర్వహించారు. కాగా ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే అందరిని బయ టకు పంపించాలని, పురుషులను ప్రసూతి వార్డులోకి ఎందుకు అను మతించారని డ్యూటీ డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, ఇదే విషయంపై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి(మిగతా వార్త 2వ పేజీలో)

## పొరపాట్లు జరగకుండా నామినేషన్లను ఆన్లైన్ చేయాలి

### కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్

**కోదాడ, మేజర్ న్యూస్ః** ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లను ఆన్లైన్ చేసేటప్పుడు జాగ్రత్త లు తీసు కోవాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. కోదాడ నియోజక వర్గం లో నామినేషన్ల చివరి రోజు మంగళవారం కోదాడ మండలంలోని గుడిబండ,అడ్లూర్, తొగర్రాయి, అల్వల పురం సర్పంచ్ లకు, వార్డు సభ్యుల ఎన్నిక నిమ్మిత్తం కొరకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నామి నేషన్ కేంద్రాలలో సాయంత్రం 5:00 గంటల తర్వాత నామినేషన్ వేయుటకు అభ్యర్థులు ఉంటే వారికి టోకెన్లు జారీ చేయాలని ఆదేశించారు.నామినేషన్ లను స్వీకరిం చిన తరువాత వెంటనే ఎలాంటి తప్పులు దొర్లకుండా టి పోల్ యాప్‌లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అనం తరం అనంతగిరి ఎంపిడిఓ కార్యాలయంలో నామినేషన్ ఆన్లైన్‌చేసేవిధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తహసీల్దార్లు హిమబిందు, వాజీద్ అలీ, ఎంపిడిఓ లు ఇజాక్ హుస్సేన్,ఆర్ ఓ లు, అధికారులు,



ఉన్నారు.అనంతగిరి గ్రామపంచాయతీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన అనంతగిరి,కిష్టపురం, అమీనాబాద్, కేం ద్రాన్ని, అనంతగిరి ఎంపిడిఓ కార్యా లయాన్ని మంగళ వారం ఆయన సందర్శించారు.

## సైబర్ నేరాల నివారణపై పోలీస్ శాఖ కృషి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**

జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వ ర్యంలో, "ఫ్రాడ్ కాఫుల్ స్టాప్" పేరుతో 42రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ఒక్క ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో చేపట్టబడుతుంది. ఈ కార్యక్ర మం భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో కళాశాల విద్యార్థినులు, విద్యార్థులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను ఈ సంద ర్భంగా విడుదల చేశారు. అనంతరం విద్యార్థు లతో సైబర్‌నేరాలకు మోసపోకూడదనే ప్రతిజ్ఞ చేయిం చారు. జిల్లా ఎస్పీ విద్యార్థులతో మాట్లాడుతూ దేశవ్యా ప్తంగా ప్రతీ రోజూ సుమారు రూ.2 వేల కోట్లు సైబర్ మోసాల ద్వారా నష్టం జరుగుతోందని తెలిపారు. దీనిని నివారించగల మార్గం ప్రజల్లో అవగాహన పెంపుదలేనని చెప్పారు. చదువుకున్న యువత సైబర్ నేరాలపై అవగా హన పెంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు, పరిసం ాల్లోని ప్రజలకు కూడా తెలియజేసే అవకాశం ఉంటుం దని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరగాళ్లు వంటి పద్ధతులతో మోసాలను (మిగతా వార్త 2వ పేజీలో)

# ఎన్నికల నియమాలని పాటించాలి: ఆర్డీవో కృష్ణారెడ్డి

**మోత్కూర్, మేజర్ న్యూస్:** ఎన్నికల నిబంధనలు, ప్రవర్తన నియమాలని అధికారులు, ప్రతి అభ్యర్థి, కార్యకర్త తప్పనిసరిగా పాటించాలని ఆర్డీవో కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పిస్తూ మొత్తం నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన మెటీరియల్ అందచేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మూడవ విడత క్రింద మోత్కూరు మండలంలో 10 గ్రామపంచాయతీలకు సంబంధించి మూడు క్లస్టర్లలో నామినేషన్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ వేసే అభ్యర్థులు బ్యాంక్ అకౌంట్, తహశీల్దార్ కార్యాలయం నుండి కుల ధ్రువీకరణ పత్రాలను ముందస్తుగా తీసుకోవాలని అన్నారు. అనంతరం ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ మండలంలోని పాటి మాట్ల క్లస్టర్ పరిధిలోని పాటిమట్ల, సదర్శాపూర్, దాచారం, అనాజిపురం క్లస్టర్ పరిధిలో అనాజిపురం, పొడిచేడు, దత్తప్పగూడెం, ముశిపట్ల క్లస్టర్ పరిధిలో ముశిపట్ల,, రాగిబావి, పనకబండ, పాలడుగు గ్రామాలలో సర్పంచుల ఎన్నిక నామినేషన్ల ప్రక్రియ



ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి. జ్యోతి, మోత్కూర్ సర్కిల్ ఇన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,ఎంపీఓ పైళ్ళ జనార్ధన్ రెడ్డి , వివిధ స్టేజి వన్ అధికారులు, రిటర్నింగ్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు గ్రామపంచాయతీ ఎన్నికలు బహిష్కరణ




**హాలియా ,మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మండల పరిధిలోని పేరూరు గ్రామపంచాయతీ ఎన్నికలకు గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరిస్తున్నారు, సర్పంచి రిజర్వేషన్ ఎస్టి, కాగా మొత్తం ఎనిమిదివార్డులు 2,3,6,8 ఎస్టీ రిజర్వేషన్, 1,4,5,7 జనరల్ కావడం జరిగినది, గ్రామస్తులు ఏ పార్టీ వాళ్లు కూడా నామినేషన్ వేయకపోవడం ఇంతగా అనిపిస్తుంది, అధికార పార్టీ కాంగ్రెస్ వేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది, ఇది ఇలా ఉండగా ఎస్టీ మహిళ ఒక్క ఓటు కూడా లేకపోవడం, ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది, దీని మీద ఆర్డిఓ కి విన్నవించినా కూడా న్యాయం జరగలేదని కొంతమంది కోర్టుకు వెళ్లడం జరిగినది, మొత్తానికి పేరూరు పంచాయతీ ఎన్నికలు బహిష్కరించటం జరిగినదని గ్రామస్తులు నాయకులు తెలియపరిచారు.

## సాధారణ ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలని డిఎంహెచ్ఓ మనోహర్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మోత్కూర్ పి హెచ్ సి ని సందర్శించారు. పి హెచ్ సి ని పనితీరుపై సమీక్షించారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం ఆశా డే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హేమంత్ కుమార్, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం



**కోదాడ, మేజర్ న్యూస్:** టిపిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొనిమంగళవారం యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కిరాజు రజనీకాంత్ మాలోవత్ చైతన్య నాయక్ లు రక్తదానం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదానం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి సురేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని స్థానిక ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు మున్సిపల్ అధికారులను కోరారు. డిసెంబర్ 2, కాలుష్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం రోజున విద్యార్థులు మున్సిపల్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్ మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని అన్నారు. ముఖ్యంగా కిరాణా, కూరగాయలు, పండ్లు, పాలు తదితర వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులను వాడటం వల్ల మానవాళి అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనుషులకు పశు పక్షాదులకు హాని చేసేటువంటి ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా చిట్యాల పట్టణాన్ని తీర్చిదిద్దాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పాఠశాల సిబ్బంది నమ్ముల ఆనందకుమార్, కె లింగస్వామి, విద్యార్థులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ,గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను సీఐ నరసింహారావు, ఎస్ఐ క్రాంతి కుమార్ మంగళవారం సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల నిర్వహణ అధికారులతో మాట్లాడుతూ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన ప్రాథమిక సదుపాయాలు, భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు అందించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, కేంద్రాల వద్ద తాగునీరు, షెడ్లు, చీకటి ప్రాంతాల్లో లైటింగ్ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ చట్టాలు, నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఎవరైనా ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగానే పోలీసుల నుంచి పర్మిషన్ తీసుకోవాలి. శాంతి భద్రతలపై ఎలాంటి రాజీ ఉండదు. ఎన్నికలను ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. ఎటువంటి అశాంతి ప్రయత్నాలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం,అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అన్నారం పంచాయతీ కార్యదర్శి రమేష్, పోలీసు సిబ్బంది, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

సూపరిండెంట్ పై సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు సహాయకులు ఎక్కువమంది ఉండడం వల్ల చిన్న పిల్లలకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని ,అందువల్ల ఎక్కువ మంది ఉండకుండా, కేవలం ఒక్కరు మాత్రమే సహాయకులుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని ప్రతి వార్డులో ఉన్న సీసీ కెమెరాలు, ఆరు బయట వాహనాలు నిలిపే చోట ఇతర ముఖ్యమైన స్థలాలలో ఉన్న సీసీ కెమెరాలను ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలని , ముఖ్యంగా ప్రధాన గేటు వద్ద ఉన్న సీసీ కెమెరాలు 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ప్రత్యేకించి ఆటోలు నిలిపే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు . జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి, డాక్టర్ వందన, డాక్టర్ నగేష్ , తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల నివారణపై పోలీస్ శాఖ కృషి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు కాబట్టి ఏ అనువ ానాస్పదలింకులు, ఫైళ్ళు క్లిక్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఎన్.సి.ఆర్.పి పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ తక్షణ చర్య తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, నల్లగొండ డీఎస్పీ కొలను .శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్ఐ విష్ణు, 2 టౌన్ ఎస్ఐ సైదులు, కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.ద

## టిడిపి వార్డు సభ్యులుగా షేక్ రసూల్ , కట్టా అనంతరెడ్డి నామినేషన్



**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల ఇస్కబావిగూడెం గ్రామ పంచాయతీలలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన తెలుగుదేశం పార్టీ వార్డు అభ్యర్థులుగా మహమ్మద్ జానిమియా, షేక్ రసూల్, కట్టా అనంతరెడ్డి లు సోమవారం తోపుచర్ల క్లస్టర్ గ్రామపం చాయతీ కార్యాలయంలో తమ నామినేషన్ లను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయి రెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్,భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్, గోలి ప్రభాకర్, చింతమల్ల ఆనంద్ కుమార్ షేక్ ఇమామ్ అలీ, రహీం జావిద్ అఫ్జల్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బేతవోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నం దాలాల్ పవర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్నిఆకస్మిక తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను జాగ్రత్తగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన వారితో మాట్లాడి, మండల కేంద్రంలో అవసరమైన వసతులు అందుబాటులో ఉన్నాయో లేదో అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో ధ్రువ కుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు,పాల్గొన్నారు.

# ప్రైవేట్ బ్యాంకులు రైతులకు, వ్యాపారులకు విరివిగా రుణాలు ఇవ్వాలి

**కోదాడ, మేజర్ న్యూస్:** ప్రైవేట్ బ్యాంకులు రైతులకు, వ్యాపారులకు, సమ భావన సంఘాల వారికి విరివిగా రుణాలు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడి బ్యాంకును అభివృద్ధి చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని కోర్టు ఎదురుగా ఏర్పాటు చేసిన పోచంపల్లి బ్యాంకు ను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూపోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చేనేత కార్మికులతో పాటు అన్ని వర్గాల వారికి సేవలు అందించాలన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణంలో పలు బ్యాంకులు సేవలు అందించడానికి ముందుకు రావడం హర్షనీయమన్నారు . కార్యక్రమంలో పోచంపల్లి బ్యాంకు అధికారులు సిబ్బందితోపాటు విశ్రాంత బ్యాంకు మేనేజర్లు దిలీప్ కుమార్, బ్రహ్మారెడ్డి, న్యాయవాది నాగు బండి కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు సుందరి



వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, కొత్త గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిక



**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్ :** నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్పంచ్ అభ్యర్థి జాల మంజుల సైదులు ఏనుగుల దోరి సర్పంచ్ అభ్యర్థి బండారు రాధికా రవిందర్ ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు మంగళవారం నాడు హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యల యంలో రాష్ట్ర అధ్యక్షుడు యన్ రామచందర్‌రావ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందిదని అన్నారు ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారు నార్కెట్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్ గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు నోముల నాగరాజు, సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కరరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు




**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వాట్సప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో ఒక వర్గాన్ని మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా,ద్వేషపూరితంగా, వర్గ వైషమ్యాలకు ప్రేరేపించేలా వ్యాఖ్యలు,పోస్టులు, వీడియోలు పెడితే,వాటిని పోస్ట్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజూర్ నగర్ ఎస్ఐ బండి మోహన్ బాబు తెలిపారు.వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే,ఆ గ్రూప్ అడ్మిన్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఎన్నికల సమయంలో శాంతి%-%భద్రతలు కాపాడేందుకు హుజూర్ నగర్ మండల ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

## ఎన్నికల నిబంధనలు అతి క్రమిస్తే కఠిన చర్యలు

**మిర్యాలగూడ మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలనియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాల గూడ రూరల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ పి ఎన్ డి ప్రసాద్ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండలం లోని పలు గ్రామాలలో పర్యటించి ప్రజలకు ఎన్నికల నిబంధనలు గురించిఅవగాహన సమావేశాలునిర్వహించారు.ఈసందర్భం గా సీఐమాట్లాడుతూ శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించేలా విద్వేష పూరితమైన పోస్టులను వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలతో పట్టుపడినట్లయితే కేసులు తప్పవని తెలిపారు. బహిరంగ ప్రదేశంలో మద్యాన్ని సేవించొద్దని మందుబాబులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సూర్యనారాయణ, మౌనిక బొమ్మ కంటి రామ్ కుమార్ ల తో పాటు వివిధ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చౌటుప్పల్,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పిబి వివాహ వేడుకల మందిరంలో చౌటుప్పల్ డివిజన్ విద్యుత్ బిసి ఉద్యోగుల సర్వసభ్య సమావేశంమంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న పుట్ట బత్తుల శ్రీనివాస్ను తిరిగి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఆయన సమక్షంలో డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా కల్లూరి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జింకల వెంకటేశం ముదిరాజ్, డివిజన్ కార్యదర్శిగా టీ ప్రభాకర్, డివిజన్ కోశాధికారిగా సుర్వి కృష్ణ గౌడ్, మహిళ అధ్యక్షురాలిగా అనుముల ప్రీతి, జాయింట్ సెక్రెటరీగా నక్క ఎలంధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమావేశంలో బాలు, సాయి కృష్ణ, రవీందర్, సత్యనారాయణ భూషణ్ నటరాజు వేణు సురేష్ శ్రీనివాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వాట్సప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో ఒక వర్గాన్ని మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా,ద్వేషపూరితంగా, వర్గ వైషమ్యాలకు ప్రేరేపించేలా వ్యాఖ్యలు,పోస్టులు, వీడియోలు పెడితే,వాటిని పోస్ట్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని నేరేడుచర్ల ఎస్ఐ ఎ.రవీందర్ నాయక్ తెలిపారు.వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే,ఆ గ్రూప్ అడ్మిన్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఎన్నికల సమయంలో శాంతి-భద్రతలు కాపాడేందుకు నేరేడుచర్ల మండల ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా 7 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ బి సందీప్ కుమార్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడవ విడత చౌటుప్పల్ మండలం లోని నామినేషన్ స్వీకరణ కేంద్రాలు.1వ క్లస్టర్ దేవలమ్మ నాగారం లో ఎనగం టి తండా,పీపల్ పహాడ్,అల్లాపురం గ్రామాలు. 2వ క్లస్టర్ కొయ్యలగూడెంలో కొయ్యలగూడెం ఎల్లం బావి ఎల్లగిరి ధర్మోజి గూడెం గ్రామాలు. 3వ క్లస్టర్ దండు మల్కాపురంలో మల్కాపురం తుప్రాన్ పేట ఖైతపురం గ్రామాలు.4వ క్లస్టర్ పంతంగి లో పంతంగి,ఆరేగూడెం, గుండ్ల బావి కాట్రేవు గ్రామాలు. 5వ క్లస్టర్ నేలపట్లలో జై కేసారం కుంట్ల గూడెం నేలపట్ల గ్రామాలు.6వ క్లస్టర్ చిన్న కొండూరులో చిన్న కొండూరు పెద్ద కొండూరు మసీదుగూడెం,మందోల్లగూడెం గ్రామాలు.7వ క్లస్టర్ అంకిరెడ్డిగూడెంలో ఎస్ లింగోటం అస్సోనిగూడెం చింతలగూడెం దామెర గ్రామాలల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో బి సందీప్ కుమార్ తెలిపారు.మంగళవారం మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా పరిషత్ సీఈవో ఎన్ శోభారాణి పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీడీవో బి సందీప్ కుమార్,ఆర్డిఓ వెల్మ శేఖర్ రెడ్డి, ఎంపీఓ అంజిరెడ్డి పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మండల పరిధిలోని సుంకెన పల్లి యూత్ కాంగ్రెస్ కమిటీని మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎస్.కె రహిమాన్ ఉపాధ్యక్షులుగా బొంతల శ్రవణ్, ప్రధాన కార్యదర్శిగా చింతకాయల నవీన్, కోశాధికారిగా దేవన బోయిన నవీన్ తో కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆవుల సునీత యాదయ్య, మాజీ సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, గంగాపురం రోశయ్య, ఊశయ్య, ఆవుల ఐలయ్య, గోపగోని సత్తయ్య, పెదవుల యాదయ్య, కొత్త శంకరయ్య, బద్రి, లింగస్వామి, నాగవచారి, బాతరాజు లింగస్వామి, బాతరాజు నాగరాజు, నరేష్, యాకారి మత్స్యగిరి, లింగారెడ్డి, రామలింగం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు తెలిపారు. మంగళవారం మండలంలో పలుగ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ విద్వేషపూరితమైన పోస్టులను వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేసే కఠిన చర్యలు ఉంటాయన్నారు. గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసామన్నారు. మద్యం సేవించి వాహనాలతో పట్టుపడితే కేసులు తప్పవని తెలిపారు. బహిరంగ ప్రదేశంలో మద్యాన్ని సేవించొద్దని మందుబాబులకు సూచించారు. మొదటి విడత సర్పంచ్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరగడానికి మండల ప్రజల సహకారం కావాలని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు. ఈ కవాతులో మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి, సర్కిల్ పరిధిలో ఎస్సైలు, సంబంధిత కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు




**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు నవంబర్ 30వ తేదీన యాదగిరిగుట్ట మండలం సైదాపురం లో జిల్లాస్థాయి కబడ్డీ జూనియర్ సెలక్షన్స్ గర్ల్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్ సిఇసి విద్యార్థులు ఆకుల పూజ, ఎయ్యాముల అంజలి, గుండెబోయిన భార్గవి ఎంపికైనట్లు తెలిపారు.ఈనెల 2,3,4 తేదీల్లో నల్లగొండ జిల్లాలోని హాలియా మండలంలో జరుగు తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నూతనకల్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు నూతనకల్ మండల కమిటీ సభ్యులు తెలిపారు.నూతన అధ్యక్షులుగా బొల్లు రాంబాబు,ప్రధాన కార్యదర్శిగా దండ శ్యామ్ సుందర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా బందు కృష్ణయ్య లు ఎన్నికైనట్లు వారు తెలిపారు.ఈ ఎన్నిక పట్ల మండల శాఖ అధ్యక్షులు బి. మల్లయ్య, కార్యదర్శి ఎ.సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎ.నారాయణ రెడ్డి,కోశాధికారి మహమ్మద్ ఇమామ్ అలి,తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు బందు కృష్ణయ్య మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

**అనంతగిరి మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను జాగ్రత్తగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన వారితో మాట్లాడి కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయో లేవో తెలుసుకున్నారు. అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. సిబ్బందితో మాట్లాడుతూ హెల్ప్‌డెస్క్ అందుబాటులో ఉంటూ అభ్యర్థులకు కావాల్సిన సమాచారం ఇవ్వాలని సూచించారు.ఖచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు.క్లస్టర్ లో ఇప్పటి వరకు దాఖలైన సర్పంచ్,వార్డు సభ్యుల నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా పూర్తిచేయాలన్నారు. రోజువారీగా నామినేషన్ల వివరాలన్నీ తమకు అందజేయాలన్నారు.పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం సందర్శించి టీపోల్లో నామినేషన్ వేసిన అభ్యర్థుల జాబితాను ఎంట్రీ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.



కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ,తహసిల్దార్ హిమబిందు,ఎంపీడీవో హరిసింగ్,ఎంపీఓ సుష్మా,ఎస్సై నవీన్ కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలపై శిక్షణ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు, స్టేజ్ టు అధికారులకు ఎన్నికల నియమ నిబంధనలపై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, తాసిల్దార్ మీరాబాయి, ఎంపీడీవో బి సందీప్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు బ్యాంకు అకౌంటు,కుల ధ్రువీకరణ పత్రం, ఓటర్ కార్డు ఆధార్ కార్డు ఆస్తి వివరాలను తప్పక పరిశీలించాలని తెలిపారు. మండల వ్యాప్తంగా ఏడు నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నామినేషన్ వేసే క్రమంలో 100 మీటర్ల ఎవరు ఉండదని అన్నారు. అభ్యర్థితో పాటు ఇద్దరు మాత్రమే అనుమతి అని తెలిపారు. నామినేషన్ పత్రం నింపడంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సహాయక కేంద్రంలో అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు. నామినేషన్ స్వీకరణ ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5:00 వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం జూమ్ మీటింగ్లో రిటర్నింగ్ అధికారులతో జిల్లా పరిషత్ సీఈవో ఎన్ శోభారాణి ఎన్నికల నియమాలపై సూచనలు చేశారు. రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల సామాగ్రిని అందజేశారు.మూడో విడత నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాట్లు సర్వం సిద్ధమైనట్లు ఎంపీడీవో బి సందీప్ కుమార్ వెల్లడించారు.

## కర్ల రాజేష్ కస్టడీ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్** గరిడేపల్లి మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఒక ప్రకటన లో మాట్లాడుతూమండల ఎంఆర్పిఎస్,ఎంఎస్పి కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సిఐ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారి మీద హత్యాయత్నం, హత్య,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,ఏ కేసు లేకుండానే, అరెస్టు వారంట్ లేకుండా 4 రోజుల పాటు కర్ల రాజేష్ ని అక్రమంగా అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు గురిచేసి అతని మరణానికి కారకులైన చిలుకూరు Siసురేష్ రెడ్డిని, కోదాడ రూరల్ సీఐ లను తక్షణమే విధులను తొలగించి, విచారణ చేపట్టి, దోషు లను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో 10వ తారీఖున కోదాడ పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా చలో కోదాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తాన్నారు..ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల నాయకులు ఉపాధ్యక్షులు దూరే వినోద్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, పిట్ట వెంకటేష్,మాచర్ల వెంకటేశ్వర్లు, నకిరేకంటి రవి, పిట్ట నాగరాజ్, కొత్తపల్లి పవన్,మచ్చ ఆదాం, బచ్చుల కూరి రాంబాబు, మచ్చ వేణు, శంకర్ దాదా, కుందేటి రాజశేఖర్,వీరబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

## నేత్ర దానం మహాదానం



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** వాసవి,వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నేత్రదాన కార్యక్రమంలో నల్లమిల్లి ఆది శేషగిరిరావు భార్య వనజ మంగళవారం ఉదయం గుండె జబ్బు కారణంగా చనిపోగా వారి నేత్రాలను డైమండ్ నేత్ర నిధికి రాచకొండ శ్రీనివాస్ రావు అడగటంతో వారి కుమారుడు వెంకటేశ్, అపర్ణ దంపతులు నేత్రదానం చేశారు. తన తల్లి నేత్రాలను దానం చేయడంతో మరో ఇద్దరికి కంటి చూపు వస్తుందని కుమారుడు తెలిపారు. డైమండ్ నిధి నుండి ఐ యన్ చైర్మన్ రమేశ్ ను పంపించి నేత్రలను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో వనితక్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఊట్కూరి నటరాజు, పుప్పల పుల్లయ్య, తాళ్లురి శ్రీను, జులురి అశోక్,నీలా రాంమూర్తి,తడకమళ్ల పరమేశం, వారి అల్లుడు, కూతురు, నాగరాజు,తేజస్వి, తదితరులు పాల్గొన్నారు. నేత్రదానం చేసిన కుటుంబానికి వాసవి,వనిత క్లబ్ లు ధన్యవాదాలు తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాసుల అంజయ్య



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాసుల అంజయ్య మంగళవారం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరము నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలతో డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించి జూలూరు క్లస్టర్ లోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు .అనంతరం అభ్యర్థి అంజయ్య మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన వారికి టికెట్ ఇచ్చినందుకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు .గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక మల్లేష్ యాదవ్ , తడక వెంకటేశం,సామ మధుసూదన్ రెడ్డి, భారత లవ కుమార్ , గునిగంటి రమేష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంపసాగర్ లో అందుబాటులో వరి విత్తనాలు

**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం కంపసాగర్ నందు గల వ్యవసాయ పరిశోధన స్థానం కంపసాగర్ లో యాసంగి సీజన్ కొరకు వరి విత్తనాలను అందుబాటులో ఉంచారు.డాక్టర్,, లింగయ్య మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్ కు అనువైన వరి రకాలైన కేఎన్ఎం 118, కే ఎన్ ఎం 1638, ఆర్ ఎన్ ఆర్ 15048, కే పి ఎస్ 6251, ఏజిఎల్ 14423 మొదలగు ఓరి రకాలను అందుబాటులో ఉంచారు కావాల్సిన రైతులు ఈ ఫోన్ నెంబర్ను 9640370666 సంప్రదించగలరు.

## జనగాం పాండు నామినేషన్

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:



మండలం పరిధిలోని తుక్కపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జనగాం పాండు అనాజిపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఎన్నికల క్లస్టర్ కార్యాలయంలో మంగళవారం నామినేషన్ దాఖలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు జనగాం పాండు కు మద్దతు తెలుపుతూ తుక్కపురం గ్రామం నుండి అనాజిపురం ఎన్నికల క్లస్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీగా మహిళలు గ్రామ ప్రజలు తరలివచ్చారు మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యదాద్రి భువనగిరి జిల్లా యాదవ్ సంఘము అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీ నల్లమాస శారదా సత్యనారాయణ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ రెడ్డి పడమటి జైపాల్ రెడ్డి గూడూరు బాల్ రెడ్డి జక్కడి శేఖర్ రెడ్డి కొల్లోజు వెంకటేష్ చారి జనగాం మహేష్ రత్నాపురం పురుషోత్తం వార్డ్ మెంబర్స్ అభ్యర్థి జనగాం ఇంద్రారమ్మ రత్నాపురం శ్రీకాంత్ జనగాం మహేష్ రాసాల క్రాంతి యాదవ్ రాసాల లింగస్వామి యాదవ్ రాసాల క్రాంతి యాదవ్ వల్లపు సతీష్ యాదవ్ ముంత కృష్ణవేణి దొమ్మటి భాగ్యలక్ష్మి ఎల్లకొండ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్నకు ప్రత్యేక పూజలు



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని దత్తాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జేరిపోతుల కరుణాకర్ సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులందరూ గెలవాలని కోరుతూ కొండ గట్టు ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుంటి మల్లేశ్ యాదవ్,గుంటి బాల్ నర్సింహ,జోగిని సిద్ధులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల అధ్యాపకులకు నేషనల్ సర్వీస్ జీవో

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల అధ్యాపకులకు నేషనల్ సర్వీస్ జీవో ప్రకటించడంపై పి ఆర్ టి యు మండల శాఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డికి పిఆర్టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు మర్రిగూడ మండల శాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మర్రిగూడ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డీ, జనరల్ సెక్రటరీ మాస బాలరాజు, పిఎంటిఏ కోశాధికారి లింగస్వామి, సిరాజ్ , అంజయ్యఉన్నారు.

## గ్రామాభివృద్దే లక్ష్యం

**రామన్నపేట, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్దే తన లక్ష్యమని, ప్రజలు ఇచ్చే విశ్వాసం, మద్దతుతో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇస్కిల్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని పైల్ల చందన వెంకటరెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** దేశంలో ఉన్న ఓబీసీలు ఎంపీసీలకు చట్ట ప్రకారం రిజర్వేషన్లు కల్పించేందుకు పెద్ద ఎత్తున ఉద్యోగం నిర్వహిస్తామని వీరికి రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టామని మిషన్ ఫర్ ద పూర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రైజ్ సంస్థ ఫౌండర్ వడ్డేపల్లి రామకృష్ణ తెలిపారు. యాదగిరిగుట్టలో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు ఓ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కోటి సంతకాలను సేకరణ కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో ప్రారంభించామని అన్నారు. ఈ కోటి సంతకాలను దేశ ప్రధానికి పంపిస్తామని అన్నారు. ఓబీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు తాము దండా మూమెంట్లు నిర్వహిస్తున్నామని అన్నారు. ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమానికి దండ మూమెంట్ అని నామకరణం చేశామన్నారు. వెనుకబడిన తరగతుల వారికి ఇప్పటివరకు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ఎవరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన వర్గాలు చట్టసభల్లో ఉండాలనేదే తమ లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేసి తక్షణమే ఓబీసీ ఎమ్మెల్సీలకు రిజర్వేషన్ ఇవ్వాలని అన్నారు. మహాత్మా గాంధీ నిర్వహించిన దండి సత్యాగ్రహాన్ని పోలిన విధంగా మా దండా మూమెంట్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎవరిని దూషించకుండా, ఎవరిని విమర్శించకుండా శాంతియుత పద్ధతిలో ఈ మూమెంట్లు నిర్వహిస్తామని అన్నారు. ఈ ఉద్యమాన్ని నిర్వహిస్తూ అన్ని నియోజకవర్గాలు, అన్ని రాష్ట్రాలను తిరుగుతూ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. ఓబీసీ ఎమ్మెల్సీ విడుదలకు విద్యా, వైద్యం అందని ద్రాక్షగా మారిందని అన్నారు. కులవృత్తులు నశించి



పోతున్నాయని బ్రిటిష్ ప్రభుత్వం చేసిన తప్పే ప్రస్తుత ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. అగ్రవర్ణాల వారు బీసీలపై, ఎంబీసీ, ఓబీసీలపై అధిపతి అన్నారు. బుడగజంగాలు, సంచార జాతులు, గంగిరెద్దుల వాళ్ళు, యాచక వృత్తిలో ఉన్నవాళ్లు నేటికీ ఇంకా వెనుకబడి ఉన్నారని ఆవేదన చెందారు. కుల మతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని తమ దండ ఉద్యమంలోకి ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అని వర్గాల వారిని పిలుపునిస్తున్నామన్నారు. ఉద్యమాన్ని సాఫీగా జరిగేందుకు ఉన్నతాధికారులకు అదే విధంగా పోలీసు అధికారులకు ఇప్పటికే అనుమతుల కోసం దరఖాస్తు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఆయన వెంట దండ మూమెంట్ వాలంటీర్లు సరస్వతి, నవీన్ పట్నాయక్, శంభూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** సీఎం రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తుంటే ఎలక్షన్ కమిషన్ మౌనంగా ఉంటుందని బీఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి విమర్శించారు. నేరేడుచర్లలో మంగళవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఓడితేనే ఆరు గ్యారంటీలు సరిగా ప్రజలకు అందుతాయన్నారు.ఓటమి భయం తో సీఎం రేవంత్ రెడ్డి సభలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలంటూ పిలుపు నియ్యడం శోచనీయమన్నారు.సర్పంచ్ ఎన్నికలకు సీఎం ప్రచారం చేయడం చరిత్రలో లేదన్నారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ప్రారంభోత్సవాలు శంకు స్థాపనలు చేస్తుంటే ఈసీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీ రెండు కుమ్మక్కైరాజకీయాలు చేస్తున్నాయని, బయటకు మాత్రం వేరువేరని ఆత్మలు మాత్రం ఒకటేనని ఆరోపించారు.కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇద్దరూ రేవంత్ రెడ్డికి సహకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో వ్యతిరేకత ఎదురు కావడంతో స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు గడపగడప తిరుగుతూ ప్రచారం చేస్తున్నారని అన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే ప్రజల పక్షాన పోరాడుతారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, చెన్నబోయిన సైదులు, దొండపాటి అప్పిరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జయ బాబు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చయ్యను గెలిపించాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మొగిలిపాక గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి జడిగే బుచ్చయ్యను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడని మాజీమత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు అనంతరం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి నృత్యాల తో భారీ ర్యాలీ నిర్వహించి వెల్వర్తి నామినేషన్ కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు కిరణ్ రెడ్డి మాట్లాడుతూ మేము ఏ విధంగా గ్రామంలో అభివృద్ధి చేశాము అదేవిధంగా బుచ్చయ్య కూడా అభివృద్ధి చేస్తాడని తెలిపారు. ర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మొగిలిపాక గ్రామ ప్రజలు నాకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిఓ లకి ట్రైనింగ్ నిర్వహణ..



**నూతనకల్, మేజర్ న్యూస్:** ఈనెల 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పిఓ లకి మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ట్రైనర్ ఆఫ్ ట్రైనర్స్ తో ట్రైనింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సునీత,తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ట్రైనర్స్ ఉప్పు నాగయ్య,వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు భక్తులు ఆలయం ముందు ఉన్న విగ్రహాలకు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పులు నడుమ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమే నైవైద్యం సమర్పించుకున్నారు. పుట్ట వద్ద పాలు పూలు పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. కోరిన కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మహా ధర్నాను జయప్రదం చేయాలి

వలిగొండ, మేజర్ న్యూస్:జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టియుడబ్ల్యూ జే (ఐ జే యు )రాష్ట్ర కమిటీ నేడు హైదరాబాద్ లో తలపెట్టిన మహాధర్నా విజయవంతం చేయాలని ఐ జే యు మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం వలిగొండ మండల కేంద్రం లోని ఐ జే యు కార్యాలయం లో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశం లో ఆయన మాట్లాడారు. జర్నలిస్ట్ ల హక్కులు సాదించుకోవడానికి తలపెట్టిన ఈ ధర్నాకు ప్రతి ఒక్క జర్నలిస్ట్ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బొడిగె మధుబాబు,పలుసం మైసయ్య, బాలరాజు నాగేల్లి వలి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ లోకి లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. రాజపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకులు చింతల రవీందర్ ,చింతల దాసు, కోటయ్య, వీరితో పాటు సుమారు 40మంది అనుచరులు.బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇదే నేపథ్యంలో రాజపేట పట్టణానికి చెందిన చింతల రవీందర్ ని రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బీర్ల అయిలయ్య ఎంపిక చేసారు.

## కెసిఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన లోని గ్రామాల అభివృద్ధి జరిగిందని భారత రాష్ట్ర సమితి యువ నేత,ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మంగళవారం మండలం లోని కుక్కడం గ్రామ పంచాయతీ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా ఉర ప్రసన్న-రాబర్ట్ నామినేషన్దాఖలు కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అల్లుబెల్లి గోవింద రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుదే సత్యనారాయణ శర్మ, నాయకులు నూకపంగ సోమయ్య, పుట్ట పద్మ, తీరంశెట్టి కోటేశ్వర రావు,నకరికంటే శ్రీను, రామస్వామి ,షేక్ మస్తాన్, షబ్బీర్, యుగేందర్, ల తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి 2006 బ్యాచ్ తోటి మిత్ర స్వాములకు భిక్ష మరియు తుండు తో సన్మానం క్రాంతినగర్లో ఘనంగా నిర్వహించారు.కుందెన చైతన్య ఇంటిలో స్వాములకు శ్రద్ధాభివందనంతో భిక్ష చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దడిగే అనిల్ స్వామి,గుర్రాల వెంకటేష్ స్వామి,జూకంటి కృష్ణ స్వామి,దొంతుల అశోక్ స్వామి,సన్మాన కార్యక్రమంలో ఎలుగల నరేష్,వస్పరి సాగర్,వస్పరి సంపత్ కుమార్,కుందెన చైతన్య,కర్రె అజయ్,మహేశ్వరం పాండు,పర్రే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుండి ఈనెల 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుం డా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నా హాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ కార్యక్రమాలు నిర్వహింస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణా సంచా, డిజేలు ఉపయోగించవద్దు అన్నారు.

## బీటెక్ కాలేజ్ కాంట్రాక్ట్ ప్రొఫెసర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలి



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో బోధనా బాధ్యతలు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్‌అనే కాంట్రాక్ట్ ప్రొఫెసర్ విద్యార్థుల నుంచి టాస్క్ పేరుతో మూడు లక్షల డబ్బులు వసూలు చేశారని వచ్చిన విద్యార్థుల ఆరోపణల నేపథ్యంలో, బీటెక్ కాలేజ్ ప్రధాన గేటు వద్ద అఖిలపక్ష విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి,బి సి సంఘం,ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు ,నాయకులు మాట్లాడుతూ విద్యార్థులపై అన్యాయంగా ఆర్థిక భారం మోపే చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ అంశంపై విశ్వవిద్యాలయం పూర్తి స్థాయి విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని విధుల్లో నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అఖిలపక్ష విద్యార్థి సంఘాలు విద్యార్థుల హక్కుల పరిరక్షణే తమ లక్ష్యమని, విచారణ పూర్తయ్యే వరకు తమ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, ఎస్ఎఫ్ఐ రవి, స్వేరో స్టూడెంట్ యూనియన్ సురేష్, పిడిఎస్యు నాయకులు హర్ష ఎం ఎస్ ఎఫ్ సుధీర్, తో పాటు గాదె శివ పాల్గొన్నారు.

## నేడు నామినేషన్ల ఉపసంహరణ



**మునుగోడు, మేజర్ న్యూస్:** మండలంలోనీ ఏడు నామినేషన్ కేంద్రాలలో బుధవారం సర్పంచ్ ,వార్డ్ సభ్యుల స్థానాలకు నామినేషన్‌ల ఉపసంహరణ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని సహాయక జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి,ఎంపీడీవో గంగుల యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం మొదటి విడత అభ్యర్థులకు ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించబడుననీ తెలిపారు. అభ్యర్థులు స్వచ్ఛందంగా తమ నామినేషన్లను వెనక్కి తీసుకోవచ్చునని పేర్కొన్నారు.

## భక్తులకు అన్న ప్రసాదం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సన్నిధిలో స్వామివారికి ప్రతి రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలుదేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర నర్సింహాచార్యులు చేనిర్వహిస్తూ గురువారంనాడు అమావాస్య సం దర్భంగా పౌండరు గడుగోలుసత్యనారాయణచారి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

## తమ్మడపల్లి గ్రామ అభివృద్ధే నా లక్ష్యం..!




**మర్రిగూడ, మేజర్ న్యూస్:** తమ్మడపల్లి గ్రామ అభివృద్ధి కోసం లక్ష్యంగా పనిచేస్తానని భారత కమ్యూనిస్టు పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెల్లం పాండు రంగారావు అన్నారు. మంగళ వారం ఆయన గ్రామంలో పర్యటించి మాట్లాడారు. విద్యార్థి దశ నుండి ఆయన ప్రజా పోరాటాలు, అన్యాయం జరుగుతున్నప్పుడు ప్రశ్నించే తత్వాన్ని ప్రజలకు సమాజ పాఠాలు నేర్పిన గొప్ప నేర్పరి. కళాకారులుగా సమాజాన్ని మేల్కొల్పే దిశగా ప్రజలను ఎంతో చైతన్యపరచు రచనలు సైతం చేశారు చెల్లం పాండురంగారావు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతూ ఎన్నో ఉద్యమాలకు తనదైన శైలిలో రచనలతో గానాలతో ఉరకలెత్తించారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాలు అందజేశారు. భారత రాజ్యాంగ రచయిత బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడుస్తూ ఎంతోమంది విద్యార్థులకు ఉచిత విద్య కోసం శ్రమించారాయన. దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాలు పట్టుకొమ్మ లని భావించి గ్రామ అభివృద్ధికై నడుం బిగిస్తున్నారు చెల్లం పాండురంగారావు. సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామంలో మద్యం డబ్బు పంచకుండా మంచి ఆలోచన గ్రామ అభివృద్ధి గొప్ప విజన్ తో ప్రజలతో మమేకమవుతూ సర్పంచ్ అభ్యర్థిగా తమ్మడపల్లి గ్రామంలో గడపగడపకు ప్రచారం చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని వినూత్న హాస్పిటల్ లో ఈనెల 7వ తేదీన నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వూర రాంమ్మూర్తి యాదవ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ ధాంగ్డే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వినూత్న ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంతో ఖరీదైన న్యూరో గ్యాస్ట్రో వైద్య పరీక్షలను ఉచితంగా చేనున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐఎంఏ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది మరో అడుగు ముందుకేస్తూ ఎంతో ఖరీదైన పరీక్షలను సైతం ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. నరాల జబ్బు పిడుసు కడుపునొప్పి, కాలేయం పెద్దప్పేగు సమస్య అంటే అనేక రోగాలను నిర్మూలించేలా డిసెంబర్ 07ఆదివారం ఉదయం 9 గంటల నుండి 2గంటలకు వరకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 5, 6 తేదీల్లో ముందుగానే రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు విజయమోహన్,రమేష్ నాయక్,రామకృష్ణ, ఉదయ్, రిజ్వాన్,వినూత్న హాస్పిటల్ మేనేజ్మెంట్ నగేష్, మధుకర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో భారీ చేరికలు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారుగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన 50 కుటుంబాలు బిఆర్ఎస్ మండల నాయకులు, అంతటి పద్మా రమేష్ గౌడ్ సారథ్యంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో అమలు కాని ఆ హామీలతో ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేస్తూ గత పదివేల కేసీఆర్ పరిపాలనను చూసి ఓర్వలేక మభ్యపెట్టే మాటలతోటి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆనాడు కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ మాట తప్పే విధానాన్ని తట్టుకోలేకని అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన ఓటమిపాలవడం ఖాయమని మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ అధికారంలోకి అని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నేతకు ఘన నివాళి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల బీసీ నేత ఆకారపు జానకి రాములు అనారోగ్యంతో మృతి చెందగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు మంగళవారం నాడు జానకి రాములు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసిన అనంతరం బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జరిగిన అన్ని బీసీ ఉద్యమాలలో జానకి రాములు ఎంతో బాధ్యతగా ముందుండి నడిచేవాడని, బీసీల హక్కులు అయిన రిజర్వేషన్ కొరకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీల అభ్యున్నతి కొరకు సమావేశంలో పాల్గొని ఎంతో విలువైన సలహాలు ఇచ్చే వాడని, బీసీలకు ఎప్పటికైనా రాజ్యాధికారం సిద్ధిస్తుందని ఆశతో జీవించాడని, సమీప భవిష్యత్తులో బీసీలు రాజ్యాధికారం వచ్చే ఈ తరుణంలో ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, గోరుగంతం శ్రీను గోపిశెట్టి సతీష్ చిలకరాజు జానయ్య నన్నెపంగ నగేష్ తదితరులు నివాళులర్పించారు.

## అత్యధిక మెజార్టీతో భరత్ ను గెలిపించాలి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేరుపోతుల భరత్ గౌడ్ ను మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారికంగా ప్రకటించారు. అనంతరం భరత్ గౌడ్ కు శాలువాలతో సన్మానించి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులను సమిష్టిగా పనిచేసి సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బత్తుల ఊశయ్య గౌడ్ . అయితరాజు యాదయ్య.పాశం శ్రీనివాసరెడ్డి. సట్టు సత్తయ్య, దోసపాటి కోటేశ్వర్, పుల్లెంల శ్రీనివాస్,బొంబాయి నరసింహ గౌడ్. వేముల నరసింహ,యానాల రాంరెడ్డి,నార్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో సిపిఐలో చేరికలు

**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు నాయకులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సమక్షంలో దండు వెంకటరమణ, మందుల పాండు, ఎం.దయాకర్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన కర్షక, కార్మిక వర్గానికి అండదండగా ఉంటూ వారి శ్రేయస్సు కొరకు పాటుపడుతుందన్నారు. పార్టీపై విశ్వాసంతో వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరడం శుభ పరిణామన్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు నీతి నిజాయితీతో గ్రామ అభివృద్ధికి పాటుపడే నాయకులను గెలిపించాలని కోరారు. ఏదో సుదీర్ఘ ప్రాంతంలో హైదరాబాదులో ఉంటూ ఏడాదికి ఓసారి ఊరికి వచ్చి ఊర్లో ప్రజలను వివిధ రకాల ప్రలోభాలు పెట్టి, ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన తర్వాత గ్రామాలను, గ్రామ ప్రజలను పట్టించుకోకుండా అందుబాటులో ఉండరని తెలిపారు.అందుకని మన గ్రామానికి మంచి నాయకుడు ప్రజల పక్షాన నిలబడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతినిత్యం పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవాలని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన వారిలో




దండు వెంకటరమణ ,స్వప్న ,అనంతమ్మ, భీమనపల్లి నరసింహ, కుప్పటి భూపాల్, దండు నవీన్, దండు సైదులు, దండు శ్రీను, ఆరెకంటి యుగంధర్, భీమనపల్లి నవీన్ తదితరులు సిపిఐ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మండల కార్యవర్గ సభ్యులు ఎం.దయాకర్, ఎం.పాండు, మరియు గ్రామ శాఖ నాయకులు దండు యాదయ్య,రొమ్ముల యాదయ్య, మిర్యాల యాదయ్య, అద్దంకి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోగారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా కునూరు సాయికుమార్ గౌడ్, నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకు వెళ్తానాని ప్రజల కష్టసుఖాలు వెన్నంటి ఉంటానని ఒక అవకాశం ఇచ్చి చూడండి నా వంతు అభివృద్ధిని చేస్తానని ఈ సందర్భంగా అన్నారు ఈయన వెంట నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా గ్రామ యువత చిన్నలు పెద్దలు భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి బల నిరూపణ చేయడం జరిగింది.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ



**చింతలపాలెం మేజర్ న్యూస్:** చింతలపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్వోలు, ఏఆర్వోలకు 2వ సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల మెటీరియల్‌ను అధికారులు ఈరోజు పంపిణీ చేశారు. మండల పరిధిలో డిసెంబర్ 03 నుండి డిసెంబర్ 05, 2025 వరకు, నాలుగు క్లస్టర్లవారీగా నామినేషన్‌లు స్వీకరించనున్నట్లు ఎన్నికల శాఖ తెలిపింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వై. శ్రీనివాస రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వి. రామచందర్ రావు, మండల తహసీల్దార్ టి. సురేందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి యన్. భూపాల్ రెడ్డి, స్టేషన్ హౌస్ అధికారి సందీప్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మండల కార్యాలయ సిబ్బందితో కలిసి అధికారులు సమన్వయపూర్వకంగా నిర్వహించారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన తహశిల్దార్



**త్రిపురారం మేజర్ న్యూస్:** త్రిపురారం, చెన్నైపాలెం గ్రామాలలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్ గాజుల ప్రమీల,ఆర్ఐ గుండె బోయిన సైదులు,కార్యదర్శి కోడిరెక్క రాజేందర్ ఎలక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక



నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మాధవ యడవల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం నాడు 50 మంది కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ మంగళవారం నాడుపార్టీలో చేరారు.ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారికి గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో ఉపమాజీ సర్పంచ్ సత్తిరెడ్డి, మర్రి రామలింగం, బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, మేకల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సంక్షేమం , అభివృద్దే శ్వాసగా పని చేస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్ :** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం మూడవ రోజు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ వామపక్షాలు కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఎలికట్టే భరత్ తో పాటు 8 మంది వార్డు సభ్యులుగా ఆమనగల్లు క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్‌శాఖలు చేశారు. ఈసందర్భంగా లక్ష్మీదేవిగూడెం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఎలికట్టే భరత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అని నమ్మిన మహాత్మా గాంధీ సహకారం చేసేందుకు గ్రామ పంచాయతీ అభివృద్దే ధ్యేయం గా గ్రామ ప్రజలకు సేవకుడిగా పని చేసి పారదర్శక పాలన అందిస్తానన్నారు .ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు.

## బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్** :గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆ పార్టీ అమలు చేయకపోవడంతో అసంతృప్తితో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి గరిడేపల్లి మండల బిఆర్ఎస్ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లో గూగుల్ ఆప్ కృష్ణ నాయక్ హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లికడియం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు అప్పన్నపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వింజమూరి వెంకటేశ్వర్లు ప్రకటించడం జరిగింది వారితో పాటు బొల్లెపల్లి సైదులు , నందిపాటి సంజీవ్ ,బొల్లెపల్లి సాయి ,అమరవరపు వెంకటయ్య మాజీ ఎంపీటీసీ 15మంది కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి మాజీ ఎంపిటిసి కడియం స్వప్న గారు దొంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గారు మాజీ ఎంపీటీసీ కడప ఇషాక్ జలగం వెంకటేశ్వర్ల గుర్రం వెంకటరెడ్డి ప్రసాద్ జి చంద్రయ్య అంజి రెడ్డి ఎస్ నాగిరెడ్డి ఆర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## కన్న ఊరు రుణం తీర్చుకోవడానికి నేను సైతం..



**రామన్నపేట మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు గర్దాస్ విక్రమ్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు, భారీ జన సందోహం మధ్య గ్రామంలో పలు వాడలలో పర్యటిస్తూ ప్రజలను మందలిస్తూ గ్రామ దేవతలను దర్శనం చేసుకుని అనంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో తన నామినేషన్ దాఖలు చేయడం దాఖలుజరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఊరు నాకు కన్నతల్లి లాంటిదని అలాంటి ఊర్లో పుట్టినందుకు నేను నా వంతు నా కర్తవ్యం గా ఈ గ్రామ అభివృద్ధిలో పాల్గొనాలంటే నేను సర్పంచ్ పదవిని అధిరోహించాలని ఆ రకమైనటువంటి నమ్మకంతో నాకు ఓట్లు వేసి పట్టం కడితే గ్రామ అభివృద్ధిలో ముందు ఉంటానని ప్రజల ఆపద కష్టసుఖాలు వెన్నంటి ఉంటానని ఈ సందర్భంగా అన్నారు ఈయన వెంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



**తిరుమలగిరి (సాగర్ ) మేజర్ న్యూస్ :** ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా ఎన్నికల నియమాలని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్య తీసుకుంటామని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికలు జరిగే విధంగా బందోబ స్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శాంతి భద్రత విషయంలో ఎలాంటి రాజీలేదని, నిబంధన ఉల్లంఘించిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో మార్క్ చేసి నామినేషన్ సమర్పించే అభ్యర్థులను, వారి వెంట ముగ్గురిని మాత్రమే అనుమతించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఐ శ్రీను నాయక్, ఎస్సై వీరశేఖర్ తదితర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలో మసకబారుతున్న బాల్యం

## పట్టించుకోని అధికారులు అక్రమంగా చెరువు మట్టి, విద్యుత్తు వినియోగం వాహనదారులకు దుమ్ము, ధూళి, పొగతో ఇబ్బందులు



నేరేడుచర్ల,మేజర్ న్యూస్:
నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ శివారులో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలలో ఇతర రాష్ట్రాల నుంచి తల్లిదండ్రులతోపాటు వచ్చిన వారి పిల్లలు చదువు సంధ్య లేకుండా బాల కార్మికులుగా ఇటుక బట్టీలలో పనిచేస్తున్నారని, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటుక బట్టీల యాజమాన్యం నిబంధనలు పాటించకుండా అక్రమంగా చెరువు మట్టి, విద్యుత్తును వినియోగించుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా, గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతూ సంబంధిత అధికారులకు ముడుపులు చెల్లిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. జానపాడు నుండి నేరేడుచర్లకు వెళ్లే రోడ్డు పక్కన ఇటుక బట్టీలు నిర్వహించడం వల్ల దుమ్ము, ధూళి, పొగతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ బాలలకు నిర్బంధ ఉచిత విద్య అందుబాటులో లేదు. అక్షరాలు దిద్దాల్సిన చేతులు మట్టి కలిపి ఇటుకలు చేస్తున్నాయి.బాల కార్మిక చట్టాలు ఏం చేస్తున్నాయి. వీరి కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలి.

**బాలల హక్కులకు రక్షణ కల్పించాలి..**

పుస్తకాలు పట్టాల్సిన బాల్యం నేడు ఇటుక బట్టీలలో మట్టి కలుపుతూ, ఇటుకలు మోస్తూ మగ్గిపోతోంది. ఇటుక బట్టీలో బాల్యం బుగ్గి అవుతుండగా ఆ చిట్టి చేతులు చక్కని రాతకు చదువుకు దూరమవుతున్నాయి. ఒక వైపు కార్మికులకు చాలీ చాలని జీతాలు ఇస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్న యజమానులు అది చాలనన్నట్లు చిన్నారులను శ్రమ జీవులుగా మార్చి వేస్తున్నారు. ఇటుకలను తయారీలో నిమగ్నమయ్యారు.ఇటికలు తయారు చేయుటకు కావలసిన మట్టిని కలుపుతూ ఇటుకలను పేరుస్తూ పెద్దలకు ఇటుక పనిలో సహకరించడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అక్షరాల దిద్దాల్సిన చేతిలో ఇటుకలు ఉండటం పలువురి హృదయాలను కలచివేస్తోంది. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ బట్టి లో ప్రతిరోజు ఉదయం. సాయంత్రం చిన్నారులు పనిచేస్తున్నారని ఇతర రాష్ట్రాల నుంచి, వేరే జిల్లాల నుంచి కార్మికులు ఇక్కడికి వచ్చి నెలల తరబడి ఉండడంతో వారితో పాటు చిన్నారులు ఇటుక బట్టీలలోనే వలస కార్మికులుగా తయారవుతున్నారు అని, యజమానులు ధనార్జనే ధ్యేయంగా చిన్నారులను సైతం కార్మికులుగా మారుస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటి బాలలే భావి భారత పౌరులు అని నానుడి పోయి ఈ బట్టి లలో చిన్నారులు రేపటి కార్మికులుగా తయారవుతున్నారు. ఒకవైపు అక్రమంగా వ్యాపారం చేస్తూ మరోవైపు చిన్నారులను సైతం విచ్చలవిడిగా వెట్టిచాకిరి చేయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్త వ్యక్తి బట్టి వైపు వెళ్తే చిన్నారులు ఎవరికీ కనబడకుండా చిన్న చిన్న గుడిసెల్లో దాచుకోవడం పరిపాటిగా మారిందని స్థానికులు అంటున్నారు. అధికారులు ఎవరు అటువైపు చూడరని, నిర్వాహకుల నుండి నెల నెల ముడుపులు భారీగా అందుతున్నాయని స్థానికుల నుండి వెల్లువెత్తుతున్న విమర్శలు, నాయకుల అండదండలు అధికారుల నిర్లక్ష్య ధోరణి వలన ఇటుక బట్టీలు నిర్లక్ష్యంగా విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముడుపుల మత్తులో ప్రశ్నించేవారు లేక ఇష్టానుసారంగా బట్టి నిర్వహిస్తున్నారని, ప్రధాన రహదారిని అనుకుని ఉన్న ఈ బట్టి వైపు ఏ ఒక్క అధికారి గానీ అటువైపు చూడకపోవడం బాధాకరమని, ఉదయం సాయంత్రం బట్టిలలో పదుల సంఖ్యలో చిన్నారులు పని చేస్తు కనబడటం వాహనదారులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. అధికారులు స్పందించి చిన్నారులను వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించాలని పసి హృదయాలను శ్రమజీవులుగా మారుస్తున్న అటువంటి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బడిఈడూ పిల్లలు బడిలో చదువు నేర్చుకోవాలి అనే ఉద్దేశంతో 6-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను ప్రభుత్వం అందిస్తుంటే అది అమలు పరచడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. బాల కార్మిక వ్యతి రేక చట్టం బాలకార్మికుల నిర్మూలనే ధ్యేయంగా ప్రతి సంవత్సరం జూన్ 12 న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న వివిధ సంఘాలు స్వచ్ఛందంగా పని చేస్తున్న క్షేత్ర స్థాయిలో అమలుకావడం లేదు. ప్రధాన రహదారి వెంట నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేరిన బట్టీలో పదుల సంఖ్యలో చిన్నారులు మగ్గిపోతున్నా, చదువులకు దూరం అయ్యి భవితవ్యం ఛిద్రమవుతున్నా బట్టి యజమానులు స్వార్ధ ప్రయోజనాలకు, ధనార్జనే ధ్యేయంగా చిన్నారులను కార్మికులుగా మారుస్తున్న అధికారులుఅటువైపు గాని చూడకపోవడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిఏటా ఆపరేషన్ స్మైల్ పేరుతో చదువుకు దూరం అవుతున్న చిన్నారులను గుర్తించక పోవడం అధికారుల నిర్లక్ష్యం అని ప్రజలు ఆరోపిస్తున్నారు. బట్టీ నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నా చిన్నారుల బాల్యాన్ని బట్టీలలో ఇటుకలు తయారీకి వినియోగిస్తున్న అధికారులు తనిఖీలు నిర్వహించక పోవడం చర్యలు చేపట్టకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బట్టి నిర్వాహకులు ఇచ్చే ముడుపులు అందుకోవడం వలనే ఇటుక బట్టీల వైపు అధికారులు చూడడం లేదని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి నెలనెలా మామూళ్లు మత్తులో సంబంధిత అధికారులు ఉండడం వల్లనే నేడు బట్టీల లో బాల కార్మికులు పెరిగారని వారి భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు చిన్నారుల భవిష్యత్తు అంధకారంలో పడకుండా చదువు వైపు దృష్టి సారించేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.దిర్శించర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ: గ్రామపంచాయతీ నుండి ఇటుక బట్టీలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని గ్రామపంచాయతీ కార్యదర్శి వివరించారు.

## శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి అమరుడు అయినటువంటి కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని బీసీ జేఏసీ నాయకులు జింకల భాస్కర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా తను ఎల్బీనగర్ చౌరస్తాలో ఒంటిపై పెట్రోలు పోసుకొని జై తెలంగాణ అని పోరాడి డిసెంబర్ 3వ తారీఖున మరణించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి అమరుడైనటువంటి శ్రీకాంతచారి వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించాలని, ఆయన చేసిన త్యాగాన్ని ప్రభుత్వం గుర్తించి డిసెంబర్ 3న సెలవు దినంగా ప్రకటించి పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు, తెలంగాణ ఉద్యమకారుల వేదిక నియోజకవర్గ కన్వీనర్ రాపోలు నవీన్ బిసి సంఘం నాయకులు చిలకరాజు శ్రీను, ఆకుల జగతయ్య గౌడ్,కొమరాజు వెంకట్,గూడ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 21,031

**-మొత్తం వార్డులు 110, పోలింగ్ కేంద్రాలు 110**



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఈ నెల 17వ తేదీన మూడో విడత జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలో 11 గ్రామపంచాయతీలు ఉండగా మొత్తం జనాభా 24,676 మంది, మొత్తం వార్డులు 110 ఉండగా అందులో 21,031 ఓటర్లు కలిగి ఉన్నట్లు ఎంపీడీవో దేవిరెడ్డి సుమంత్ రెడ్డి మంగళవారం తెలిపారు. కాగా గ్రామ పంచాయతీల వారీగా మొత్తం జనాభా,ఓటర్ల,వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి.అమరవరం జనాభా 3540, ఓటర్లు 2993 మంది, వార్డులు 12, అంజలిపురం జనాభా 562, ఓటర్లు 564, వార్డులు 8, బూరుగడ్డ జనాభా 3194, ఓటర్లు 2595, వార్డులు 12, గోపాలపురం జనాభా 2020, ఓటర్లు 1829, వార్డులు 10 , కరక్కాయలగూడెం జనాభా 1647, ఓటర్లు 1548, వార్డులు 10, లక్కవరం జనాభా 2543, ఓటర్లు 2065, వార్డులు 10, లింగగిరి జనాభా 2824, ఓటర్లు 2293, వార్డులు 10, మర్రిగూడెం జనాభా 913, ఓటర్లు 716, వార్డులు 8, సీతారాంపురం జనాభా 549, ఓటర్లు 430, వార్డులు 6, శ్రీనివాసపురం జనాభా 1856, ఓటర్లు 1602, వార్డులు 10, వేపల సింగారం జనాభా 5028, ఓటర్లు 4396, వార్డులు 14 ఉన్నాయి.ద

## ఎన్నికల విధులపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలో మూడో విడత జరగనున్న రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం ప్రిసైడింగ్ అధికారులకు స్థానిక వివిఎం హైస్కూల్ నందు ఎన్నికల విధులకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు ఎన్నికల విధులలో పాటించవలసిన నియమ నిబంధనలు, జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రిసైడింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ప్రీసైడింగ్ అధికారి ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ కవిత, ఎంపీడీవో సుమంత్ రెడ్డి, ఎంఈఓ సైదా నాయక్, పిఓలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియ ముగిసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.బీబీనగర్ పట్టణ కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుని వలె పనిచేయాలని సూచించారు.సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి బహుమతిగా అందజేయాలని వారు అన్నారు.

## వాయు పుత్రునికి ఆకు పూజ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన వాయు పుత్రునినీ కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు వాయు పుత్రునికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు.వాయుపుత్రునికి సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. వాయు పుత్రు నికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పిం చారు. ఈ పూజల్లో పాల్గొన్న స్థానికులు, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**
ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు చౌటుప్పల్,నారాయణపూర్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల,మోటకొండూర్ మండలాలకు సంబంధించి 124 గ్రామపంచాయతీలు, 1086 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతరావు తెలిపారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని,ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని.. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు,ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు



లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

# భారీ జనసందోహం మధ్య మారేపల్లి నామినేషన్



**రామన్నపేట, మేజర్ న్యూస్:** నాకు ఓటేసి గెలిపిస్తే కొమ్మాయిగూడం ప్రజలకు సేవకుడిగా ఉంటానని గ్రామ సమస్యలు తన సమస్యలుగా భావించి సమస్యలు తీరుస్తానని గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం నాడు భారీ జన సందోహంతో ర్యాలీగా కొమ్మయిగూడెం గ్రామం నుండి బయలుదేరి రామన్నపేట గ్రామపంచాయతీ వద్ద నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందుంటానని వారు పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో తమకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు తాను ప్రజలకు ఓటర్లకు రుణపడి ఉంటానని వారు తెలిపారు. వీరి వెంట కొమ్మాయిగూడం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీరేశంని కలిసిన సంజయ్ బాబు



చౌటుప్పల్, మేజర్ న్యూస్: జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నియమితులైన పాశం సంజయ్ బాబు ముదిరాజు మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశుని మర్యాదపురం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తన నియామకానికి సహకరించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో చిట్యాల పుర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మేకల యాదన్న, చెరుకుపల్లి శ్రీశైలం యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాశం రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలోభాగంగా మూడవరోజు మంగళవారం మాడ్గులపల్లి మండలం లోని తోపుచర్ల, ఇసుకబావిగూడెం, సిత్యాతండ, గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గా నన్నేపోయిన పార్వతమ్మ-లింగయ్య, కల్లూరి అనిత-వెంకట్ రెడ్డి, మాడుగుల శంకరమ్మ - చంద్రశేఖర్, లు తన అనుచరులతో కలిసి తోపుచర్ల క్లస్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరెడ్డి కి నామినేషన్ లను ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులు కల్లూరి అనిత-వెంకట్ రెడ్డి, మాడుగుల శంకరమ్మ - చంద్రశేఖర్, లు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమ విజయానికి సోపానాలు అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లయితే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ వార్డు అభ్యర్థులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు




**పాలకీడు మేజర్ న్యూస్:** పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామం(కొత్త తాండా) నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారుగా 150 కుటుంబాలు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కావూరి వెంకటేశ్వర్లు.. మాజీ సర్పంచులు,వార్డు నెంబర్లు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. అందరూ కలిసిజాన్ పహాడ్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా రామావత్ లక్ష్మీ శంకర్ నాయక్ ను ప్రకటించారుఅనంతరం ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఓడితేనే ఆరుగారంటీలు అమలు అవుతాయని.. అన్నారు. కార్యక్రమంలోమండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగేళ్ల సైదులు, మాజీ మార్కెట్ డైరక్టర్ దైద సైదులు, షోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ,మండల మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మండల నాయకులు షేక్ బాబు,బొడ్డుపల్లి భార్గవ్, ఉబ్బపల్లి కిరణ్, రామావత్ రామారావు, షేక్ నజీర్, షేక్ పిర్సబ్, అరిగేల రాజీవ్, అరిగేల,అశోక్, దైద అనిల్, వక్కవంతుల మారయ్య, నాగేళ్ల ఆంజనేయులు, రామకృష్ణ, సైదులు, పాల్గొనటం జరిగినది.

# జర్నలిస్టుల మహాధర్నాను జయప్రదం చేయాలి



**చిట్యాల, మేజర్ న్యూస్ః** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో ఈనెల 3 న హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ వద్ద నిర్వహించునున్న మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు ఏల్ల బయన్న జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. చిట్యాల పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సకలజనుల సమ్మె లో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉవ్వెత్తున జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను బలంగా వినిపించడంలో ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇండ్ల ప్లాట్లను, ఇళ్ల నిర్మాణం, అర్హులకు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ప్రత్యేక ప్రమాద బీమా సౌకర్యం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్షుడు మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, సహాయ కార్యదర్శి కూనూరు మధు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జి లింగస్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న పాల్గొన్నారు.

# రెడ్ల రేపాక గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్

**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన దేశ బోయిన బాలస్వామి యాదవ్ మంగళవారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకోవచ్చి



గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి, మాద శంకర్ గౌడ్, మైనార్టీ నాయకుడు ఎండి జానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేత్ర దానం మహాదానం



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్ః** వాసవి,వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నేత్రదాన కార్యక్రమంలో నల్లమిల్లి ఆది శేషగిరిరావు భార్య వనజ మంగళవారం ఉదయం గుండె జబ్బు కారణంగా చనిపోగా వారి నేత్రాలను డైమండ్ నేత్ర నిధికి రాచకొండ శ్రీనివాస్ రావు అడగటంతో వారి కుమారుడు వెంకటేశ్, అపర్ణ దంపతులు ఓప్పుకొని నేత్రదానం చేశారు. తన తల్లి నేత్రాలను దానం చేయడంతో మరో ఇద్దరికి కంటి చూపు వస్తుందని కుమారుడు తెలిపారు. డైమండ్ నిధి నుండి ఐ యన్ చైర్మన్ రమేశ్ ను పంపించి నేత్రలను తీసుకెళ్లారు.ఈ కార్యక్రమం లో వనితక్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఊట్కూరి నటరాజు, వుప్పల పుల్లయ్య, తాళ్లురి శ్రీను, జులురి అశోక్,నీలా రాంమూర్తి,తడకమళ్ల పరమేశం, వారి అల్లుడు, కూతురు,నాగరాజు,తేజస్వి, తదితరులు పాల్గొన్నారు. నేత్రదానం చేసిన కుటుంబానికి వాసవి,వనిత క్లబ్ లు ధన్యవాదాలు తెలిపారు.